DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, డిసెంబర్ 29, 2025

# అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి



- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం
- మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది
- ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు
- మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ
- విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

5 లో




# దోపిడీ దారులు

- వ్యాపారాల పేరుతో ఆక్రమణకు గురవుతున్న ప్రధాన రహదారులు
- డ్రైనేజీలను దాటి కట్టడాలు నిత్యం ప్రజలు సంచరించే దారులకు అడ్డంకులు
- అత్యాశతో ఆర్ అండ్ బి స్థలాన్ని సైతం ఆక్రమిస్తున్న బడా వ్యాపారులు
- దోచుకున్న వాడికి దోచుకున్నంత అనే నానుడిని నిజం చేస్తున్న వైనం
- అక్రమ వ్యాపారులకు అండగా నిలుస్తూ అధికారులు అందిస్తున్న మితిమీరిన సహకారం
- నడిరోడ్డుపై అడ్డంగా హోర్డింగ్స్ దర్శనమిస్తున్న దృశ్యం
- అసలే ఇరుకు రోడ్డు దానికి తోడు రోడ్డుపై బోర్డులు, చైర్లు అడ్డం
- భయమేలా మీకు మేమున్నంతవరకు అని హామీ ఇస్తున్న అధికార యంత్రాంగం

11 లో



ప్రధాన రహదారులన్నీ ఆక్రమణలకు గురవుతుండడం ఇది సర్వసాధారణమవ్వడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. గ్రామాల్లోని రహదారులు సైతం వ్యాపారాల పేరుతో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు, షెడ్లు నిర్మిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసి కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుంటే దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నారనే సామెత గుర్తుకు రావడంలో అతిశయోక్తి ఏమీ లేదు. అసలే లారీల కారణంగా రోడ్లన్నీ అధ్వానంగా మారి ప్రయాణికులు రోడ్లపైన ప్రయాణాలు చేయలేని దుర్భర పరిస్థితి నెలకొన్నది.. వీటి కారణంగా వాహనదారులు మరింత తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే కనీస విచారణ గాని, హెచ్చరించడం గాని అధికారులు చేయకపోవడం నిజంగా అన్యాయమని ఎద్దేవా చేశారు. ఈ విషయంపై తక్షణమే అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి స్థానికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుచున్నారు.

చర్ల, డిసెంబర్ 28 (డిడి 9 వార్త)

## మేడారం మహాజాతరకు భారీ భద్రత

- గద్దెల చుట్టూ పోలీసు భద్రతా వలయం ఏర్పాటు
- 200 మంది పోలీసు ఇన్స్పెక్టర్లతో నిరంతర పహారా
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

13 లో

## భద్రాద్రిలో ముక్కోటి వేడుకలకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- నేడు గోదావరిలో హంస వాహనంపై తెప్పోత్సవం

2 లో





## గోదావరి తీరాన 'ఏరు' సంబరం

- సంస్కృతి-సంప్రదాయాల సమ్మేళనం
- జన హృదయరంజకం
- భద్రాద్రిలో సరికొత్త ఒరవడి..
- పర్యాటకులను మంత్రముగ్ధులను చేసిన కళా ప్రదర్శనలు
- పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ దొర, స్థానిక ప్రముఖులు

కలెక్టర్ చొరవతో నయనానందకరంగా ఏరు ఉత్సవం

2 లో

## శ్రీ కృష్ణావతారంలో భద్రాద్రి రాముడి కనువిందు

- ముగిసిన రామయ్య అవతార లీలా ఘట్టం
- భక్తజన సంద్రమైన రామాలయం
- భక్తజనంతో పులకించిన మిథిలా స్టేడియం
- ది క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ సహకారంతో కన్నుల పండువగా శోభాయాత్ర
- నేడు తిరుమంగై ఆళ్వార్ పరమపదోత్సవం

13 లో



# భద్రాద్రిలో ముక్కోటి వేడుకలకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- నేడు గోదావరిలో హంస వాహనంపై తెప్పోత్సవం
- రేపు తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనం
- భక్తులకు అసౌకర్యం కలగకుండా పక్కా ఏర్పాట్లు
- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాచలం, డిసెంబర్ 28 (డిడి9 వార్త)** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించనున్న ముక్కోటి-వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ చాంబర్లో వివిధ శాఖల అధికారులతో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం పరిసర ప్రాంతాలను సర్వాంగసుందరంగా అలంకరించామని చెప్పారు. ఆలయ ప్రాంగణం చలువ పందిళ్లు, మామిడితోరణాలు, పూలమాలలు, విద్యుత్ దీపాలతో శోభిల్లుతుండగా, కరకట్ట, రామాలయ పరిసరాలు, సూపర్‌బజార్ సెంటర్, బ్రిడ్జి పాయింట్లలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారు తొమ్మిది రోజుల పాటు తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారని, ఈ అవతార దర్శనాలు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం గోదావరి తీరంలో నిర్వహించనున్న తెప్పోత్సవానికి హంస వాహనాన్ని సిద్ధం చేశామని, గోదావరిలో హంస వాహనంపై స్వామివారి విహారం భక్తులకు విశేష అనుభూతిని అందించనున్నట్లు చెప్పారు. 30వ తేదీ తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా స్వామివారు వైకుంఠ రాముడిగా దర్శనం ఇవ్వనున్నారని వెల్లడించారు. ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ప్రాంతాలను సెక్టార్లుగా విభజించి, క్యూలైన్ల నిర్వహణ, భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం, దేవస్థానం అధికారులు సమన్వయంతో పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే వివిఐపి, విఐపి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కేటాయించిన సెక్టార్లలో సంబంధిత అధికారులు మాత్రమే అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. భద్రాచలానికి వచ్చే భక్తులు స్వామివారి దర్శనంతో పాటు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని కలెక్టర్ సూచించారు. గోదావరి నదిలో బోటింగ్ సౌకర్యం, ఘాట్ల సహజ సౌందర్యం, నది ఒడ్డున ఏర్పాటు చేసిన గుడారాల్లో రాత్రి బస సదుపాయాలు, ఐటీడీఏ గిరిజన మ్యూజియం, బొజ్జికుప్ప-బెండలంపాడు ట్రెక్కింగ్, కిన్నెరసాని పరివాహక ప్రాంతాల సహజ అందాలు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఈ పర్యాటక, సాంస్కృతిక ఏర్పాట్లలో మహిళా సమాఖ్యలకు పెద్దపీట వేసి, స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులు దర్శనం అనంతరం క్రమశిక్షణ పాటిస్తూ, అధికారులు సూచించిన మార్గాల్లోనే ప్రయాణించి, శాంతియుతంగా ఉత్సవాల్లో పాల్గొనాలని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముక్కోటి-వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు భద్రాద్రిలో ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా, భక్తులకు మరపురాని అనుభూతిని అందించేలా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గోదావరి తీరాన 'ఏరు' సంబరం





**భద్రాచలం, డిసెంబర్ 28 (డిడి9 వార్త)** ఏరు ఉత్సవాలతో భద్రాద్రి పట్టణంలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. గోదావరి నది తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవ, దూరదృష్టితో రూపొందించిన ఈ ఏర్పాట్లు ఏరు ఉత్సవాలకు ప్రత్యేక వైభవాన్ని సంతరించాయి. నదీ తీరమంతా పండుగ వాతావరణంతో కళకళలాడగా, సంప్రదాయ అలంకరణలు, రంగురంగుల దీపాల వెలుగులు, కళా వేదికలు ఉత్సవాలకు అదనపు ఆకర్షణగా నిలిచాయి. గోదావరి ప్రవాహం నడుమ సాంస్కృతిక సుగంధం పరిమళించడంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ, శాస్త్రీయ నృత్యాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించాయి. గోదావరి నది ప్రవాహానికి తాళం వేసినట్లుగా సాగిన నృత్య ప్రదర్శనలు భక్తి, ఆనందం, ఉత్సాహాన్ని ఏకకాలంలో కలిగిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కళలు, సంస్కృతి, ప్రకృతి సమన్వయంతో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఏరు ఉత్సవాల ముఖ్య ఉద్దేశ్యాన్ని మరింత బలపరుస్తూ, నది ప్రాధాన్యతతో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఏరు ఉత్సవాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయే మరపురాని అనుభూతిగా మారాయని సందర్శకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, పట్టణ ప్రముఖులు, నృత్య-సంగీత కళాకారులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పశువులకు సకాలంలో వైద్యం చేయించి కాపాడుకోండి

- వ్యాధులు రాకుండా తప్పనిసరిగా టీకాలు వేయించండి
- అన్నిటికీ మూలాధారం పశు సంపదే
- తాడ్వాయి మండలంలో టీకాల కార్యక్రమం ప్రారంభం
- నాలుగు టీమ్‌లతో గ్రామాల వారీగా వ్యాక్సినేషన్
- ఉదయం పూట పశువులను మేతకు వదలవద్దని సూచన
- టీకాలు వేయిస్తే భారీ నష్టాలను నివారించవచ్చు
- అశ్రద్ధ చేస్తే పశువులు మృతిచెందే ప్రమాదం
- గంటలోపు వైద్యం అందకపోతే ప్రాణాపాయం
- ఏజెన్సీ రైతులు అప్రమత్తంగా ఉండాలి
- బీరెల్లి, రంగాపురం, కాటాపురం, మేడారం ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా
- పశువైద్యుల డా॥రాజశేఖర్



**ఏటూరునాగారం (క్రైమ్), డిసెంబర్ 28, (డిడి9 వార్త)** ఏజెన్సీ గ్రామాలలోని రైతులు తమ పశువులకు సకాలంలో వైద్యం చేయించి కాపాడుకోవాలని తాడ్వాయి పశువైద్యులు డాక్టర్ రాజశేఖర్ సూచించారు. పశు సంపదే రైతుకు ప్రధాన ఆధారం అని పేర్కొన్న ఆయన, చిన్న అశ్రద్ధ కూడా భారీ నష్టాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. తాడ్వాయి మండల వ్యాప్తంగా పశువులకు టీకాల కార్యక్రమం ప్రారంభమైంది. పశువైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక టీమ్‌లతో గ్రామాల వారీగా పశువులకు వ్యాక్సిన్లు వేస్తున్నారు. టీకాల సమయంలో పశువులను ఉదయం పూట ఇంట్లోనే ఉంచి, మేతకు వదలవద్దని రైతులకు సూచించారు. టీకాలు వేయించకపోతే పశువులు వివిధ వ్యాధుల బారిన పడి వేలాది రూపాయల నష్టం వాటిల్లే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. వ్యాధులు సోకిన తర్వాత వైద్యం చేయడంలో ఆలస్యం జరిగితే పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొన్ని సందర్భాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే గంటలోపు చికిత్స అందించకపోతే ప్రాణాంతకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పశువైద్య సిబ్బంది గ్రామాలవారీగా పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులు సహకరిస్తే వారి పశువులకు వెంటనే టీకాలు వేస్తామని తెలిపారు. గత వారం రోజులుగా మండల పరిధిలోని బీరెల్లి, రంగాపురం, కాటాపురం, తాడ్వాయి ఏరియా, మేడారం, లింగాల, బందాల, కొడిశల ప్రాంతాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో తాడ్వాయి వెటర్నరీ అసిస్టెంట్ రాజు, కాటాపురం వెటర్నరీ అసిస్టెంట్ ప్రణ్ణ, ఇతర ఏవీసీలు, వైద్య సహాయకులు, కాటాపురం మహిళా వైద్యులు, గోపాలమిత్రలు పాల్గొంటున్నారు. రైతులు పశువైద్యుల సలహాలు, సూచనలు పాటించి తమ పశువులకు సకాలంలో వైద్యం చేయించాలని వైద్యులు కోరారు.

# మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

- 35 మంది ప్రయాణికులు సురక్షితం




**భద్రాచలం, డిసెంబర్ 28 (డిడి9 వార్త)** తూర్పు మన్యం అటవీ ప్రాంతమైన మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ఆదివారం ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఏపీలోని గోకవరం నుండి భద్రాచలం వస్తున్న ఆర్టీసీ బస్సు ఘాట్ రోడ్డులోని దుర్గగుడి సమీపంలో అదుపు తప్పింది.

## ఘటన వివరాల్లోకి వెళ్తే..

గోకవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సుమారు 35 మంది ప్రయాణికులతో భద్రాచలం వైపు వస్తుండగా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని దుర్గమ్మ గుడి వద్ద మలుపు తిరుగుతున్న క్రమంలో ఒక్కసారిగా అదుపు తప్పింది. బస్సు వేగంగా వెళ్లి రోడ్డు పక్కనే ఉన్న చప్టా బ్రిడ్జిపైకి ఎక్కి నిలిచిపోయింది. బస్సు మరో అడుగు ముందుకు వేసి ఉంటే లోయలోకి పడిపోయే ప్రమాదం ఉండేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనతో హాహాకారాలు చేశారు. అయితే, డ్రైవర్ అప్రమత్తతతో బస్సు బ్రిడ్జిపైనే ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులను మరో వాహనంలో వారి గమ్యస్థానాలకు పంపించారు.

# మంగపేట బస్టాండ్ నిర్మాణంలో నాసిరకం పనులు ప్రజాధనం దుర్వినియోగం

- బస్టాండ్ ప్రాంగణం ఎత్తు పెంచాలని బీజేపీ డిమాండ్

**మంగపేట డిసెంబర్ 28డీడీ9 వార్త**

మంగపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆర్టీసీ బస్టాండ్‌ను మంగపేట బూత్ అధ్యక్షులు ఎడ్లపెళ్ళి సాయికుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పరిశీలించారు. మంగపేట మండలంలో బస్టాండ్ లేక ప్రయాణికులు ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి హోదాలో చందులాల్ నిధులు మంజూరు చేసినప్పటికీ బస్టాండ్ కార్యరూపం దాల్చలేదని, ప్రస్తుత ప్రభుత్వం బస్టాండ్ నిర్మాణానికి సుమారు రూ.50 లక్షలు కేటాయించడంతో పాటు అదనంగా కలెక్టర్ ఫండ్ నుంచి రూ.11 లక్షలు మంజూరు చేసిందని బీజేపీ ములుగు జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అయితే, ప్రస్తుతం జరుగుతున్న బస్టాండ్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టుగా ఉందని ఆయన విమర్శించారు. బస్టాండ్ ప్లాట్‌ఫాం ఎత్తు రోడ్డుకు సమానంగా ఉండటం వల్ల వర్షాకాలంలో భారీగా నీరు నిలిచే ప్రమాదం ఉందన్నారు. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు బస్టాండ్ ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ, రైతు సేవా సహకార సంఘం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు రోడ్డుపై మోకాలు లోతులో వర్షపు నీరు ప్రవహించిందని, ఆ వరద నీరు మొత్తం బస్టాండ్ ప్రాంతాన్ని ముంచేసిందన్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా కూడా బస్టాండ్ ప్లాట్‌ఫాం ఎత్తు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వర్క్ నామ్స్ ప్రకారం బస్టాండ్ ప్రాంగణాన్ని మొరంతో నింపాల్సి ఉండగా, కాంట్రాక్టర్ లాభం కోసం మొరంకు బదులు మట్టిని పోసి పనులు చేసినట్టు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఇది ప్రజాధనం దుర్వినియోగమేనని, పనులపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొలాల నుంచి తీసుకొచ్చిన మట్టి వల్ల వర్షం పడితే ఆర్టీసీ బస్సులు బస్టాండ్ ప్రాంగణంలో దిగబడి బయటకు వెళ్లే పరిస్థితి ఉండదని, ఇది ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంగణం ఎత్తు పెంచడంతో పాటు, మట్టిని తొలగించి మొరంతో నింపాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మంగపేట బస్టాండ్‌ను పరిశీలించిన సందర్భంగా స్థానిక ప్రజలు నాసిరకం పనులపై ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి మార్పు కనిపించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట బూత్ అధ్యక్షులు ఎడ్లపెళ్ళి సాయికుమార్, బీజేపీ ములుగు జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు, ములుగు జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రామ్కి, బీజేపీ నాయకులు పి. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# గుట్టలును కొల్లగొట్టే మేడారం పనులు..!

- పూసుగుట్టను పుటం పెట్టిన కాంట్రాక్టర్లు
- అటవీ–రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ మట్టి, మొరం తవ్వకాలు

**ఏటూరునాగారం, డిసెంబర్ 28 (డీడీ9 వార్త):**

జాతర పనులంటే చాలు కాంట్రాక్టర్లకు పండుగ వచ్చినట్లుగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మేడారం జాతరకు మంజూరైన రోడ్లు, సైడుకాల్వలు, అంతర్గత సీసీ రోడ్డు పనుల పేరిట అక్రమ మట్టి, మొరం తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

మేడారం జాతర పనుల కోసం రోడ్డు విస్తరణ, సైడుకాల్వల నిర్మాణాలకు సైడు బర్మ్ అవసరం. ఈ పనులకు నాణ్యతగల మొరం, మట్టిని అటవీ శాఖ అనుమతులు తీసుకుని, సీ ఫీజు చెల్లించి వినియోగించాల్సి ఉంది. కానీ ఈ ప్రక్రియంతా తలనొప్పిగా భావించిన కాంట్రాక్టర్లు రెడ్డిగూడెం వెనుకభాగంలో ఉన్న పూసుగుట్టను లక్ష్యంగా చేసుకుని అక్రమ తవ్వకాలకు పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి.

టిప్పర్లు, ట్రాక్టర్లతో భారీగా మట్టి, మొరం తరలించి రోడ్డు విస్తరణ పనులకు సైడుబర్ములుగా వేసి చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని మట్టి వినియోగంతో పాటు, రాళ్లు, రప్పలు, కట్టెపుల్లలు కలిసిన మట్టిని కూడా రోడ్డు పనులకు ఉపయోగించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే మట్టిని అంతర్గత రోడ్లకు కూడా వినియోగించారని తెలుస్తోంది.

**మట్టితరలింపుతో లక్షల రూపాయల సొమ్ము**

అక్రమ మట్టి, మొరం తవ్వకాల ద్వారా కాంట్రాక్టర్లు లక్షలాది రూపాయల విలువైన ప్రభుత్వ వనరులను కొల్లగొట్టారని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించినట్లు సమాచారం.

మట్టి, మొరం తరలింపును అడ్డుకోవాల్సిన అటవీ శాఖ, ఎండౌమెంట్ శాఖ, రెవెన్యూ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ గుట్ట భూమిని ప్రభుత్వం మేడారం జాతర అవసరాల కోసం దేవాదాయ శాఖ అధికారులకు అప్పగించగా, గత మినీ జాతరకు దాదాపు 60 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ కూడా నిర్మించారు. అయినప్పటికీ గుట్టను తవ్వుతున్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి అక్రమ తవ్వకాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.






# అనారోగ్యంతో ఉన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకన్న బాబును పరామర్శించిన వగ్గేల పూజ, శ్రీరామ్మూర్తి

**అశ్వారావుపేట, డిసెంబర్ 28 (డిడి9 వార్త):**

అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబును అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేల పూజ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జారపు శ్రీరామ్మూర్తి శనివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వెంకన్న బాబు, ఇటీవల ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం తిరుమలకుంట గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వగ్గేల పూజ, జుజ్జారపు శ్రీరామ్మూర్తి ఆయన నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

వెంకన్న బాబు త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజా క్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్ అభ్యర్థి మాడి ముత్యాలు, జుజ్జూరి సత్యనారాయణ

# ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన మడకం కుమారి ఆంథ్రయ్య

**అశ్వరావుపేట: (డి డి 9 వార్త)28**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణపురం పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చిన్నంశెట్టి నాగేంద్ర కుమార్ గారి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణనిర్వహించగా దీనిలో ముఖ్యఅతిథిగా మడకం కుమారి ఆంధ్రయ్య* గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పని చేస్తోందని రైతులు కూలీలు మహిళలు యువతకు మేలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలు చేస్తోందన్నారు

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఉండాలంటే ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ చేసిన మంచి పనులు చెప్పాలని కోరడం జరిగింది.





# ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

- పేర్లు మార్చుతూ కుట్రలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం..
- మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 28:**

జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపు మేరకు.. రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల తో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ టాకీస్ సెంటర్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిరుగార్చేందుకు బీజేపీ ప్రభుత్వం వికసిత్ భారత్ జి. రామ్. జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకొరావాలని కుట్ర చేస్తోందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ ఆరోపించారు. మహాత్మా ఉపాధి హామీ పథక అమలు బాధ్యత నుంచి కేంద్ర ప్రభుత్వం పక్కకు తప్పుకోవాలని చూస్తోందని, పేదలు, గ్రామీణ కూలీలకు భరోసాగా ఉన్న ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. దీనికి నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసనలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, పనికి ఇచ్చే గౌరవాన్ని ప్రజలకు వివరంగా తెలియజేసి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలపై దాడి... పేదల హక్కులపై కుట్ర ...

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఉగ్ర నిరసన...

**పినపాక,డిసెంబర్ 28 (డి డి 9 వార్త) ఆర్సి:**



పినపాక బయ్యారం క్రాస్ రోడ్ యందు మహాత్మా గాంధీజీ పేరుతో దేశ పేదలకు ఉపాధి, గౌరవం, భరోసా అందించిన గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగించి, ప్రజలను మభ్యపెట్టే కుట్రకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఘనంగా మహాధర్నా నిర్వహించింది.పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు జరిగిన ఈ నిరసన భాగంగా ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కాంగ్రెస్ పార్టీ పోరాటానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా శ్రీ పాయం మాట్లాడుతూ — గాంధీ, ఉపాధి హామీ పథకం కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, దేశంలోని కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారంగా మారిన చారిత్రాత్మక ఉద్యమమని తెలిపారు. అలాంటి పథకం పేరును మార్చడం ద్వారా గాంధీజీ ఆశయాలను తుంగలో తొక్కడమే కాకుండా, పేదల ఉపాధిపై, రాజ్యాంగ విలువలపై, ప్రజాస్వామ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష దాడి చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇది పేరు మార్పు పేరుతో చేస్తున్న మోసం మాత్రమే కాదని, గ్రామీణ కూలీల హక్కులను కాలరాసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. గాంధీజీ బాటలో నడిచే పార్టీ కాంగ్రెస్ అని, పేదల హక్కుల కోసం, శ్రమజీవుల గౌరవం కోసం, ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఆపదని ఎమ్మెల్యే స్పష్టమైన హెచ్చరిక చేశారు. దేశాన్ని ఏకం చేసిన గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ సహించరని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఈ మహాధర్నా ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం , సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తల మరియు మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు...

# యువత వ్యాపార రంగం వైపు అడుగులు వేయాలి : మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

- బోడుప్పల్‌లో ఘనంగా కుబేర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

**బోడుప్పల్,డిసెంబర్ 28,(డిడి9 వార్త ):**



యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగం వైపు ముందడుగు వేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన కుబేర ఫిల్లింగ్ స్టేషన్ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు. ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణలో నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసం పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ రమేష్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొమ్మక్ విశ్వనాథ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకుడు బొమ్మక్ నిఖిల్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భయాందోళనకు గురి కావద్దు

**భూపాలపల్లి డిసెంబర్ 28 (డిడి 9వార్త )**

పులి సంచారం తో ప్రజలు భయాందోళనలకు గురి కావద్దని ఎస్పీ సూచించారు. చిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీమ్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుందని ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దనిఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు వెళ్లవద్దని, పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు.



# పిఏసీఎస్ , డీసీసీబీ లకు నామినేట్ వద్దు ఎన్నికలే ముద్దు

- రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు

**వైరా, డిసెంబర్ 28,డిడి9 వార్త :-**



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఏసీఎస్), జిల్లా కేంద్ర సహకార సంస్థలకు (డీసీసీబీ ) పాలక మండలి నామినేట్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సభ్యులకు ఎన్నికల నిర్వహించడం ద్వారా పాలకవర్గం ఎన్నిక చేయాలని, రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా విశాల పరపతి సంఘం ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ రైతు ప్రతినిధులు కాకుండా రాజకీయ కార్యకర్తలను నామినేట్ చేసి సహకార వ్యవస్థను నాశనం చేసే విధానం వద్దని రాంబాబు, చలపతిరావు అన్నారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయకపోవడం, యూరియా సరఫరా లో ప్రభుత్వం పట్ల రైతులు వ్యతిరేక భావంతో ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నామినేటెడ్ సభ్యులు ద్వారా కబంధ హస్తాల్లో కి తీసుకురావాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. రైతుల షేర్ క్యాపిటల్ తో పాటు ప్రభుత్వ సహకారంతో దశాబ్దాల నుంచి రైతులకు రుణాలు, విత్తనాలు,ఎరువులు అందించడం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల పాత్ర గణనీయంగా ఉందని అలాంటి వ్యవస్థ లో నామినేటెడ్ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తొలగించాలని, అధిక వర్షాలతో ప్రకృతి మూలంగా రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,నాయకులు కరుగంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, కోడూరి సత్యనారాయణ, వడ్లమూడి మధు, కామినేని రవి,యనమద్ది రామకృష్ణ,అమరనేని కృష్ణ, బాణాల కృష్ణమాచారి ,మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు, గొల్లపూడి వెంకటేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్,మాడపాటి, రాజేష్, నూకల వెంకటేశ్వరరావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం
- మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది
- ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు
- మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ
- విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం
- మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర,డిసెంబర్ 28,(డీడీ9 వార్త):**

స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర..ఈ పట్టణంలో అభివృద్ధినీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అద్భుతమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది మధిర పట్టణాల్లోనే, స్వాతంత్ర సమర యోధులకు ఆశ్రయము కల్పించింది ఈ పట్టణంలోని అని తెలిపారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన నాయకులు పుట్టిన చారిత్రాత్మక నగరం మధిర అన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించకుండా నిజాం ప్రభుత్వం నిషేధం విధిస్తే సర్దార్ జమలాపురం కేశవరావు సవాల్ విసిరి మారువేషన్లో మధిర నడిబొడ్డున మూడు రంగుల జెండా ఎగురవేశారని అది స్వాతంత్ర స్పూర్తిని రగిలించింది అని తెలిపారు. మధిర సమీపంలోని తొండలగోపవరం కేంద్రంగా నల్లమల గిరిప్రసాద్ నిజాం వ్యతిరేక పోరాటం నడిపారని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమం ఆంధ్ర మహాసభలకు మధిర కేంద్రంగా కొనసాగిందని వివరించారు. దేశానికి అంతటికి ఒక సంవత్సరం ముందే స్వాతంత్రం వస్తే తెలంగాణ రాష్ట్రానికి 17 సెప్టెంబర్ 1948లో ప్రధానమంత్రి నెహ్రూ, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల నాయకత్వంలో నిజాం నుంచి విముక్తి కల్పించి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. ఒక పక్క ఏరు మరోపక్క చెరువుతో మధిర పట్టణం విస్తరణ సమస్యను ఎదుర్కొంటుంది జనం మాత్రం మధిరలో నివసించేందుకు పోటీ పడుతున్నారు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం, భూ సేకరణకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. మధిర పట్టణ విస్తీర్ణనతో పిల్ల నుంచి డ్రైనేజీ నీరు బయటికి రాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్టు తెలిపారు. ఇళ్లలోంచి వచ్చే నీటిని ట్రీట్మెంట్ చేసి బయటకి పంపుతాం, వరద నీటి కోసం మరో ప్రత్యేక వ్యవస్థను నిర్మిస్తాం తొందర్లోనే వాటికి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం సంబంధిత అధికారులు, వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అదనపు కలెక్టర్ ను ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నియమించాం వారిపైన కలెక్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. వర్షం రాగానే కరెంటు స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఎంత గాలి, వర్షం వచ్చిన కరెంటు సరఫరా నిలిచిపోవడం అనేది ఉండదని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్టే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి జి ప్లస్ టు టవర్స్ తో హౌసింగ్ కాలనీ నిర్మించబోతున్నాం త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కోర్టు కొత్త బిల్డింగ్ పనులు శరవేయంగా సాగుతున్నాయని అన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లోని రైతులు వారి ఉత్పత్తులను మధిర పట్టణంలో అమ్ముకునేందుకు, మధిర పట్టణ వాసులకు తాజా కూరగాయలు అందుబాటులోకి తెచ్చేందుకు రైతు బజార్ ఏర్పాటు చేశానని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలన్న ఆలోచనతో, మన పిల్లలు చదువుకుంటేనే మధిర పట్టణానికి భవిష్యత్తు ఉంటుందన్న దూరదర్శతో డిగ్రీ, జూనియర్, కళాశాల తోపాటు హైస్కూల్ భవనానికి కొత్త బిల్డింగులు నిర్మిస్తున్నాం ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలిచామని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిరను విద్యా కేంద్రంగా మార్చాలని ఆలోచనతోనే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ లను తీసుకువచ్చినట్టు తెలిపారు. ప్రపంచీకరణతో పరిశ్రమల్లో కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నారు ఆ పరిశ్రమల్లో ఉపయోగించే యంత్రాలను మన ఐటిఐలో ప్రవేశపెట్టి వాటిని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి మన మధిర నియోజకవర్గానికి చెందిన యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. త్వరలో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులకు భూమి పూజ చేస్తానని అన్నారు. చదువు పూర్తి చేసుకుని ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారు. అయినా ఉద్యోగం రాక యువత, ఖర్చులు భరించలేక మన రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ విషయాన్ని నా పాదయాత్ర సమయంలో అనేకమంది వివరించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు మధిర పట్టణంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను మంజూరు చేశామని తెలిపారు. హైదరాబాదులో కోచింగ్ ఇచ్చే అత్యుత్తమ లెక్చరర్ల ద్వారా ఆన్ లైన్లో మధిర పట్టణంలోని ఇక్కడే కూర్చుని చదువుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందితే స్థానిక రైతులకు యువతకు మేలు చేకూరుతుందన్న ఆలోచనతో మధిర, ఎర్రుపాలెం రెండు ప్రాంతాల్లో ఆధునిక ఇండస్ట్రియల్ పార్కులు ప్రారంభించామన్నారు. ఈ పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలు పెట్టుకోవడానికి అవసరమైన కరెంటు, నీళ్లు, రోడ్డు, మార్కెట్ వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకుంటే పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయిస్తాం అన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టే మధిర పట్టణంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఎన్ని ఎక్కువ గ్రూపులు పెట్టుకుంటే అంత మంచిది, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్, సబ్బులు, అగరవత్తుల తయారీ వంటి కార్యక్రమానికి వారం రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిర పట్టణం మన అందరిదీ పట్టణానికి సమీపంలో అమరావతి నగరం, బందర్ పోర్టు, రైల్వే ట్రాక్, నాలుగు గ్రీన్ ఫీల్డ్ హైవేలు వెళ్తున్నాయి ఇక్కడ ఉత్పత్తి చేసే వస్తువులన్నిటిని సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. రాజకీయాలు ఎన్నికల వరకే మళ్లీ ఎన్నికలు మరో మూడు సంవత్సరాలకు జరుగుతాయి రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం ఎవరికి ఏ ఆలోచన ఉన్న తనతో పంచుకోవాలని డిప్యూటీ సీఎం పట్టణ మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. మధిర పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోంది, ఐదు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం, జమలాపురం ఆలయాన్ని టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నాం అభివృద్ధి నియోజకవర్గంలో మొత్తంగా టెంపుల్,ఎకో టూరిజం అభివృద్ధి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.








# కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి


**డీ డీ 9వార్త, ములుగు బ్యూరో :**

(ములుగు )కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్య మించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్ అన్నారు. మల్లంపల్లి మండల కమిటీ అత్యవసర సమావేశం కత్తి హరీష్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ హాజరు అయి మాట్లాడుతూ కల్లుగీత కార్మి కుల సమస్యల పరిష్కారం కొరకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉండాలని అన్నారు.సమావేశం అనంతరంనూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా ముత్యాల వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి గా కక్కెర్ల సాంబయ్య గౌడ్ కార్యదర్శిగా మచ్చిక రవి గౌడ్ ఉపాధ్యక్షులుగా కత్తి హరీష్ గౌడ్ కోశాధికారిగా మార్క విజేందర్ గౌడ్ మండల సల హాదారులుగా తోటకూరి మనోహర్ స్వామిగౌడ్ మూల వెంకటేశ్వర్లు గౌడ్ జనగం సాంబయ్య జనగాం మల్లయ్య గౌడ్ కమిటీ సభ్యులుగా ఓడపల్లి పెద్దరాజు గౌడ్ దొనీకేల శ్రీనివాస్ గౌడ్ గోపాల్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్ర మంలో పొన్నం రవిగౌడ్ పెరుమాం డ్ల విద్యాసాగర్ గౌడ్ రాపర్తి ప్రవీణ్ గౌడ్ మండల శ్రీధర్ గౌడ్ గడ్డమీద భాస్కర్ గౌడ్ కోటగిరి సుధాకర్ గౌడ్, ముత్యాల భాస్కర్ గౌడ్ వడ్లకొండ కుమార్‌స్వామి గౌడ్ తడుక ఐలయ్య గందు రవీందర్ గౌడ్ తో పాటు 25 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# కుందూరు శ్రీనివాస్ రెడ్డి కి ఘనంగా సన్మానం

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 29:**

ఈరోజు స్థానిక గంగానగర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ బై ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సంపూర్ణ సహకారంతో కృషితో గత కొన్ని సంవ త్సరాలుగా పెండింగ్ లో ఉన్న బొగ్గు లోడింగ్ గణనీయంగా పెంచడంతో పాటు, ఫేస్2 లోడింగ్ పున ప్రారంభా నికి కీలకంగా పునర్ ప్రారంభ దీనికి సహకరించిన లారీ అసోసియేషన్ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డికి ఈ విశేష సేవలకు గుర్తింపుగా ట్రాన్స్పో ర్ట్ అసోసియేషన్ సభ్యులు మరియు ట్రాన్స్పోర్ట్ గుమస్తాలు కలిసి కుందూరు శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సన్మానించడం జరుగింది,అనం తరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. మన సంఘ చరిత్రలోనే తొలిసారిగా ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడికి సన్మానం జరగడం గర్వకారణం ఈ విజయంలో మార్గద ర్శకత్వం అందించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి నిరంతరం సంఘం కోసం కృషి చేస్తున్న మా లారీ అసోసియేషన్ గాని ట్రాన్స్పోర్ట్ సంఘం గాని ఎల్లవేళలా మాకు వెన్నుదండగా ఉంటున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొ న్నవారు లారీ అసోసియేషన్ సెక్రెటరీ అమ్ము, బుకింగ్ ఇంచార్జ్ తరుణ్, వైస్ ప్రెసిడెంట్ సుభాని, కోశాధికారి రఘు పతిరావు, బయటి లోడింగ్ ఇంచార్జ్ రవి, శామంతుల రాజు, సీతయ్య, కరీం, ఈసంపల్లి రవి,అధిక సంఖ్యలో లారీ డ్రైవర్స్ ఓనర్స్ ట్రాన్స్పోర్ట్ అసోసి యేషన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందిన రవి సుమన్

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 29:**



తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభినందనల వెల్లువ. నిన్న సాయంకాలం మార్కం డేయ కాలనీలోని తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక రేడియం శ్రీనివాస్ సుపుత్రుడు చి,, రవి సుమన్ ఇటీవల పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ లో జాయిన్ అయిన కొద్ది మాసాలలోనే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి తీసిన లఘు చిత్రానికి అవార్డు రావడం అట్టి అవార్డు పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం గోదావరిఖని ప్రజలందరి కీ గౌరవంగా ఉంది అలాగే కళాకారుల అందరికీ కూడా ఎంతో ఆదర్శనీయంగా ఇంప్రెషన్ గా ఉందని ఈ సందర్భంగా పా ల్గొన్న పుర ప్రముఖులు కళాకారులు ప్రొ డ్యూసర్లు రవి సుమన్ ని కొనియాడుతూ అభినందనలు చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో నిర్మతల మండలి పెద్దపల్లి శాఖ అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్, గాంధీ గిరి వార్తల చైర్మన్ దయానంద్ గాం ధీ,కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టే మహేష్,నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బి ఎన్ క్రియేషన్ అధినేత బడికిల గణేష్, కళాకారిణి జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవీ రాజు న్యూ ఇండియా పార్టీ,సీనియర్ కళాకారులు వాసు, కుమార్,లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, రేడియం శ్రీనివాస్, వి6 శంకర్, ఉపాధ్యాయులు సతీష్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. అశోక్ వేముల తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు పెద్దపెల్లి శాఖ.

# జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

- **అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు**
- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి**



**ఖమ్మం,డిసెంబర్ 28,(డీడీ9 వార్త):**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసర మని,అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీ టర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని,బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీ లిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క స్పష్టం చేశారు.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందించడం జరిగింది.

జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అంది వ్వాలని, 252 జీవోను సవరించాలని,వ ర్కింగ్ జర్నలిస్టులకు,డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారం దరికీ అందివ్వాలని,కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయా లని,అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలి స్టుల బృందం విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ జర్న లిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్న లిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేం దుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉం దన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీ లిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాం త్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాల రావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంక టేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, డిసెంబర్ 28(డిడి 9 వార్త);**

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో సర్పంచ్ సంజీవ్ తాత ఇల్లం దుల లింగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కఇల్లందుల లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.



# నేటి నుంచి మండల వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం




**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**

నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నట్లు బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.బయ్యారం రైతు వేదికలో ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది.యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది.ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది.దీనివల్ల అవకతవకలకు తావుండదు.

రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది.

ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు,ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా), మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది.భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది.మండలంలో రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ.శ్రీనివాసరావు తెలిపారు.ఈ యాప్ పై గురిమెల్ల, గౌరారం,ఉప్పలపాడు,బాలాజీ పేట, బాల్యతండ,వెంకట్రాంపురం, జగ్గుతండా,బయ్యారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీ సెక్రటరీ,సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం..



**మణుగూరు , డిసెంబర్ 28 (డి డి 9 వార్త)...**

మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వరంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరుకాపు సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులు వివిధ పార్టీలలో ఉప సర్పంచ్ లు గాండ్ల సురేష్, గువ్వా రాంబాబు, పెనుగొండ మహేష్ మరియు వార్డ్ మెంబర్లుగా మాదాడి రాజేష్, మద్దిశెట్టి అనిల్ నాయుడు, అడబాల సత్యవతి,బిల్లా రూప, దాచేపల్లి దుర్గ గార్లు ఎన్నికైన సందర్భంగా వారిని మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యాలయంలో ఘనంగా శాలువాలు మరియు పూల మాలతో సన్మానించి అభినందనలు & శుభాకాంక్షలు తెలియజేయడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్,వలసాల వెంకట రామారావు,ఎడవల్లి వెంకటయ్య, కుర్రి నాగేశ్వరరావు,వుటుకూరు సత్యనారాయణ,గోపిశెట్టి శివయ్య, గాజుల రమేష్,పోట్ల ముత్తయ్య,లక్ష్మీశెట్టి ప్రసాద్, పెండ్యాల నాగేశ్వరరావు, మామిడిపల్లి సీతారాములు, మామిడిపల్లి శ్రీనివాస్,మిరియాల భాస్కర్,బత్తిని రామచందర్, మీసాల దుర్గారావు, మేడ నాగేశ్వరరావు,అమూల్ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, తంతరపల్లి శోభన్, తంతరపల్లి కృష్ణ,బత్తుల శ్రీనివాస్, పూజారి చందు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

- **మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్**



**బోనకల్,డిసెంబర్ 28,(డీడీ9 వార్త):**

ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ ఆదివారం పత్రికాప్రకటనలో తెలిపారు ,గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది,ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది . ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .

కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు.




# హెచ్సీఏలో లో సంస్కరణలు తేవాలి

- **కొత్త జిల్లాలకు గుర్తింపు ఇవ్వాలి.**
- **మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ బాధ్యుడు బి అజయ్ సారథి రెడ్డి.**

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**

వరంగల్ లోని వంగాలపల్లి లో జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూ డి సి ఏ జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్ గౌడ్ అధ్యక్షత వహించగా డబ్ల్యూ డి సి ఏ కార్యదర్శి చాగంటి శ్రీను( మార్షల్ శ్రీను) కార్యదర్శి నివేదిక పెట్టగా ఈ సమావేశానికి హాజరైన మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యుడు బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ హెచ్సీఏ లో సంస్కరణలు తేవాలన్నారు ముఖ్యంగా కొత్త జిల్లాల అన్నింటికీ హెచ్సీఏ గుర్తింపుని ఇవ్వాలని తెలిపారు హెచ్సీఏ హైదరాబాద్ లోనే కేంద్రీకృతం కాకుండా మారుమూల ప్రాంతాలకు వికేంద్రీకరణ కావాలన్నారు మారుమూల ప్రాంతాలలో క్రికెట్ అభివృద్ధికి హెచ్సీఏ తోడ్పాటు అందించాలన్నారు మారుమూల ప్రాంతాల్లో ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులు ఉన్నారని వారిని కూడా హెచ్సీఏ ప్రోత్సహించి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు ఈ సందర్భంగా కొత్త జిల్లాలకు గుర్తింపు ఇచ్చి ఆయా ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను జాతీయ రాష్ట్ర ఐపిఎల్ స్థాయి క్రికెట్ లలో ఆడేందుకు అవకాశం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి అన్ని విధాల అవకాశాలు ఇవ్వాలని కోరారు.

# మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని మర్యాద పూర్వకంగా కలిసిన జల్లారం సింగిరెడ్డిపల్లి సర్పంచ్ యమున శ్రీనివాస్

**మంథని డిసెంబర్ 28(డిడి 9 వార్త);**

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, మరియు మండల అధ్యక్షులు రొడ్డ బాపును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లారం సర్పంచ్ యమునా శ్రీనివాస్. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు.

గ్రామ ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా తీసుకోవాల్సిన చర్యలపై సర్పంచ్ గారు తన అభిప్రాయాలను వివరించారు. దీనికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ సానుకూల స్పందన తెలుపుతూ, గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ భేటీ ద్వారా స్థానిక నాయకత్వం మధ్య సమన్వయం మరింత బలపడటం, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం పెరగడం వంటి మంచి ఫలితాలు కనిపించనున్నాయని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సమావేశాలు మరిన్ని జరగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.





## మల్లన్న స్వామి శోభాయాత్రలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, డిసెంబర్ 28(డిడి 9 వార్త);**

8 INC కాలనీలో నిర్వహించిన మల్లన్న స్వామి శోభాయాత్రను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించి, శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతులతో, సుభిక్షంగా జీవించాలని, పాడి పంటలతో పెద్దపల్లి జిల్లా ప్రాంతం సమృద్ధిగా ఉండాలని స్వామివారి దీవెనలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్

- **ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ నిరసన**

**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త);**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం ఉదయం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరిచి కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,ఎక్స్ ఎంపీపీ కోలేటి మారుతి ,మాజీ పీఏసీఎస్ చైర్మన్లు ఇనగంటి భాస్కరరావు, సుతారి రాజేందర్, సయ్యద్ ఇక్బాల్,మాజీ కోఆప్షన్ సభ్యులు ముస్తక్,రఫిక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు,అంబిరు శ్రీను,జెమినీ గౌడ్,రఫీక్ సోహెల్,వెంగలి తిరుపతి,పిల్లి రాజు,మల్యాల మహేష్,పంజా సాయిరాం,యూసఫ్ లల్లు,మెరుగు కుమార్, పచ్చునురి రాజు,మెహరాజ్ ఖాన్, గడ్డం రాజమహేందర్,తుటి రాజు,మెడగొని విజయ్,మాదాసు విజయ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గత–ప్రస్తుత ప్రభుత్వాల తీరుతో కృష్ణ జలాలు చంద్రార్పణం

- **డా. నలమాస శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**



**హైదరాబాద్,డిసెంబర్ 28,(డిడి9 వార్త)**

నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూల సూత్రాలు. అలాంటి కీలక వనరైన కృష్ణ నది జలాల విషయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడంతో దక్షిణ తెలంగాణ తీవ్రంగా నష్టపోయింద అని ఆదివారం జాగృతి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు.కృష్ణ జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా వినియోగించుకుంటుంటే,తెలంగాణ చేతులు కట్టుకొని చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు

2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 811 టీఎంసీల కృష్ణ జలాల పంపకాన్ని మార్చకుండా ఉంచడం తెలంగాణకు శాపంగా మారిందని గోదావరి బేసిన్‌పై ఎక్కువ దృష్టి పెట్టి కృష్ణ బేసిన్‌ను విస్మరించడం వల్ల ఈ ప్రాంత రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది అని ట్రిబ్యునల్, ఇంటర్-స్టేట్ అగ్రిమెంట్ల విషయంలో గత ప్రభుత్వం చేసిన వ్యూహపరమైన తప్పిదాలు తెలంగాణ నీటి వాటాను బలహీనపరిచాయి అని ఈ సందర్భంగా తెలిపారు

నీటి కేటాయింపులు లేకుండానే కృష్ణ బేసిన్‌లో ప్రాజెక్టులు చేపట్టడం, కమాండ్ ఏరియా పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజాధనం వృథా అయ్యింది అని కృష్ణ జలాల దోపిడీని అడ్డుకోవాల్సిన కేంద్రం, కేఆర్ఎంబీ కూడా బాధ్యతగా వ్యవహరించలేదన్న విమర్శలు ఉన్నాయన్నారు

కృష్ణ నదిలో తెలంగాణకు న్యాయమైన వాటా సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని దక్షిణ తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరారు

# దేశానికే దిక్సూచి కాంగ్రెస్..

- **ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం.**
- **ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై**
- **జాతీయ రహదారి పై నిరసన..**

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 28:**

దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు,సామాజిక మార్పులకు,అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో మధుకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.అనంతరం మహాత్మా గాంధీ పేరును తొలగించి,ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బీజేపీ కుట్రలు చేస్తోందని జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ



సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న ముంబైలో కేవలం 26 మందితో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రస్థానం,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించే స్థాయికి ఎదిగిందని. దేశంలో అసమానతలను తొలగించి, హిందూముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందించింది. ఆహార ధాన్యాల కొరత ఉన్న రోజుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చింది. భూమి లేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు.

విద్య, సాంకేతిక రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ఐఐటీలు నవోదయ,సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. బ్యాంకుల జాతీయాకరణ ద్వారా ఆర్థిక ఫలాలను సామాన్యులకు అందించామన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చి, రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.పేదలకు కూలీ గిట్టుబాటు కాక ఇబ్బంది పడుతున్న సమయంలో, ఎలాంటి అల్లర్లు లేకుండా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' తెచ్చింది కాంగ్రెస్సేనని మధుకర్ రెడ్డి అన్నారు.అయితే, నేటి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ పేరును తొలగించి, పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణతో ముందుకెళతాం అన్నారు.పార్టీ చేసిన త్యాగాలు, పేదలకు అందించిన పథకాలను వివరిస్తాం అన్నారు.పేదలకు మేలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,వీరబోయిన సంపత్,చెరుకుపల్లి నర్సయ్య,నాగరాజు, సుమన్,పగడాల శ్రీను,పార్వతి,ఉపేందర్, తిరుమల సంజీవ రెడ్డి,సల్లగుండ్ల వెంకట నారాయణ,నిర్మల రెడ్డి,కొత్త వినయ్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నేతలకు "కృష్ణవేణి" ఘన సన్మానం!!

- **ఓట్లేసిన జనాలకు అండగా నిలవండి**
- **కష్టసుఖాల్లో తోడై భరోసా ఇవ్వండి**
- **గ్రామ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేయండి**
- **మీ విజయం ముందు తరాలకు భవితవ్యం**
- **కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల**

**హుస్నాబాద్, డిసెంబర్ 28 (డిడి9 వార్త):**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలిచిన పలువురు ప్రజా నేతలకు "గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల" డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఘన సన్మానం నిర్వహించారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ........ ఓట్లేసిన జనాలకు అండగా నిలవండి అని కష్టసుఖాల్లో తోడై భరోసా ఇవ్వండి అని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేయండి అని తద్వారా గ్రామ పంచాయతీ జిల్లాలోనే అత్యుత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని చేజిక్కించుకోండి అని సూచించారు. మీ విజయం ముందు తరాలకు భవితవ్యం



అని మార్గదర్శకమని కొనియాడారు. వేర్వేరుగా జరిగిన సన్మాన కార్యక్రమాలలో వెన్కేపల్లి సర్పంచ్ మునిపాల సునీత రవి, జాగిరిపల్లి సర్పంచ్ తొంట రజనీకాంత్, ఆరేపల్లి ఉపసర్పంచ్ వెంగళ రవి, వార్డు మెంబర్లు నాగండ్ల బిక్షపతి పాల్గొన్నారు.

# గాంధీ పేరు తొలగించి దేశ ప్రజలను మోసం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

**మణుగూరు, డిసెంబర్ 28 (డి డి 9 వార్త)**

మణుగూరు,మండలంలో ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ మరియు పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహాత్మా గాంధీజీ పేరు మీద అమలులో ఉన్న గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చి దేశ ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. గాంధీజీ ఆశయాలను, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజల హక్కులను హరించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈరోజు మణుగూరు పట్టణంలోని బ్యాంక్ సెంటర్ నందు మండల &పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు బోనగిరి శివసైదులు అధ్యక్షతన జి రాంజీ ఉపాధి పథకం రద్దు చేయాలనీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి అని ప్రధాన రహదారి పై రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...**

గాంధీ ఉపాధి హామీ పథకం కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారంగా మారిన చారిత్రక పథకమని, అలాంటి పథకం పేరును మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేయడమే కాకుండా గాంధీజీ ఆశయాలపై ప్రత్యక్ష దాడి చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.

ఇది కేవలం పేరు మార్పు కాదని, పేదల ఉపాధిపై, గాంధీజీ గౌరవంపై, రాజ్యాంగ విలువలపై చేసిన దాడిగా అభివర్ణించారు.

పేదల హక్కుల పరిరక్షణ కోసం, గాంధీజీ ఆశయాలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ ధర్నా ద్వారా డిమాండ్ చేశారు...

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు , పి సుధాకర్ రెడ్డి , సామ శ్రీనివాస్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా , ఉప సర్పంచ్ సురేష్, వార్డు మెంబర్ రాజేష్ , మానస , మంగతాయి , జీవరత్నం , చింతల కృష్ణ గారు, మండల ముఖ్య నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం మాయం యువత భవిష్యత్తుకు ముప్పు..!

- **లక్ష్మీపురంలో పంచాయతీ నిర్ణయంపై మండిపడుతున్న ప్రజలు**
- **క్రీడా మైదానాన్ని కబ్జా చేసిన గ్రామ పంచాయతీ**
- **ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాలకు విరుద్ధంగా నిర్ణయం**
- **గ్రామ భవిష్యత్తును దెబ్బతీస్తోందంటూ ఆవేదన**

**కన్నాయిగూడెం, డిసెంబర్ 28,డిడి9వార్త:**

కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఉన్న ఏకైక క్రీడా ప్రాంగణాన్ని గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి వినియోగించడంపై గ్రామ యువత, క్రీడాకారులు, ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, యువకులు రోజూ. క్రీడలు ఆడుతూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి ఉపయోగపడుతున్న ఈ మైదానాన్ని తొలగించడం ఎంత వరకు సమంజసం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు ఒకవైపు క్రీడలకు ప్రోత్సాహం, యువతను మత్తు పదార్థాల నుంచి దూరం పెట్టాలంటూ ప్రచారం చేస్తుండగా, మరోవైపు గ్రామ స్థాయిలో ఉన్న క్రీడా మైదానాలనే తొలగించడం ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాలకు విరుద్ధమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి పేరుతో యువతకు అవసరమైన మౌలిక వసతులను నాశనం చేయడం సరైన నిర్ణయం కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటికే ఇతర ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండగా, తప్పనిసరిగా క్రీడా మైదానాన్నే ఎంచుకోవడం వెనుక ఉద్దేశాలు ఏమిటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, క్రీడా ప్రాంగణాన్ని పరిరక్షించి పంచాయతీ భవన నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. క్రీడా అవకాశాలు లేకపోతే గ్రామ యువత భవిష్యత్తే అంధకారమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా మైదానాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ముత్తారంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

- **15 గ్రామ పంచాయతీల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా; దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న నాయకులు**

**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త):**

ముత్తారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర అద్వితీయమని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని కొనియాడారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ రజిత రఫీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చం రావు, డాక్టర్ చారి, నూనెటి కృష్ణ, డాక్టర్ శంకర్, రాపెల్లి రామన్న, కుక్కల చంద్రమౌళి, బాలసాని రాజకుమార్, అనుము గోపాల్, కోలా విజయ్, మ్యాదరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# సుందిల్ల గ్రామ నూతన పాలక వర్గానికి ఘన సన్మానం

- **నేటి యువతకు ఆదర్శంగా నూతన పాలక వర్గం.**
- **తాజా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ జనగామ తార రామస్వామి.**
- **గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం.**
- **సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి.**

**మంథని,డిసెంబర్ 28 (డిడి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ జనగామ సదానందం,వార్డు సభ్యులకు కమాన్ పూర్ సింగిల్ విండో తాజా మాజీ డైరెక్టర్ జనగామ తార రామస్వామి శాలువా తో నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే సుందిల్ల గ్రామంలో ఉంటూ ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ రామస్వామి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముస్త్యాల గ్రామ నూతన సర్పంచ్ కి ఘన సన్మానం....!

**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్,ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణని శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రులు షేక్ జమీల్ హుస్సేన్,కొండ్ర అంజయ్య,కాపుర బోయిన సతీష్,షేక్ గౌస్ పాషా,షేక్ యాకుబ్, షేక్ ఇంతియాజ్, షేక్ తాజుద్దీన్ బాబా,గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బేరపున్నం చందర్,సుందిల్ల రాజు, రవి,సిద్ద శేఖర్,సుందిల్ల సతీష్ మరియు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి - పాకాల దుర్గాప్రసాద్

- **జనవరి 10 నుంచి మూడు రోజుల పాటు అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్**
- **కరపత్రాలను ఆవిష్కరించిన పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్**

**భద్రాచలం, డిసెంబర్ 28 ( డిడి9 వార్త )**

భద్రాచలం పట్టణంలో జనవరి 10, 11, 12 తేదీలలో భద్రాచలం పట్టణం నిర్వహించనున్న అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రాన్ని పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాకాల దుర్గా ప్రసాద్ గారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులై శారీరక దృఢత్వం,క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. టోర్నమెంటు నిర్వాహకులు మాట్లాడుతూ వరసగా మూడవ సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను 10, 11, 12 తేదీల్లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి రూ.12,000, ద్వితీయ బహుమతి రూ.8,000, తృతీయ బహుమతి రూ.5,000, నాల్గవ బహుమతి రూ.3,000గా నిర్ణయించగా, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ మరియు ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ కు రూ.1,000 చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.టోర్నమెంట్ ప్రవేశ ఫీజు రూ.800గా నిర్ణయించగా, ఎంట్రీల చివరి తేదీ జనవరి 8గా తెలిపారు.భద్రాచలం మరియు పరిసర ప్రాంతాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, అంబు, పెద్ద నాగ, చిన్న నాగ, తాటి ఉదయ్, బోళ్ళ కృష్ణ, నారాయణ, డిపో సత్తి, కారం రవితేజ, సవలం వంశీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త)**

ముత్తారం మండలంలోని జిల్లాలపల్లి గ్రామంలోని సర్పంచ్ గడ్డం రాజేశం కూతురు బొల్లి సంధ్య మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ముత్తరాం మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం కుమార స్వామి వారి వెంట కమాన్పుర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య,మాట్లా రవి,గడ్డం శంకర్, గడ్డం గట్టయ్య,అనవేని భీమయ్య గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశ స్వాతంత్ర్య పోరాటానికి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేసింది

- **ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..**

**మణుగూరు. డిసెంబర్ 28 (డి డి 9వార్త)**



దేశ స్వాతంత్ర్య పోరాటానికి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేసిందని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ తోపాటు, ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం,14 టైర్ టిప్పర్ యూనియన్,మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాల వద్ద ఆయన పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం అందించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మహోన్నత త్యాగాలు,అమరవీరుల పోరాటాలు, లక్షల మంది కార్యకర్తల అంకితభావాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.మహాత్మా గాంధీ అహింస ఉద్యమం నుంచి, జవహర్ లాల్ నెహ్రూ దూర దృష్టి వరకు, సర్దార్ పటేల్ దేశ ఐక్యత నుంచి.. ఇందిరా గాంధీ సాహసోపేత నిర్ణయాల వరకు, ప్రతి దశలో కాంగ్రెస్ పార్టీ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడిందని ఆయన తెలిపారు. రైతులు, పేదవర్గాల ప్రజలు,మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మద్యే ఉంటూ పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి. బాబు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా.శ్రీనివాసరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి రహీమ్ పాషా,బొగ్గుముటా అధ్యక్షుడు రాంబాబు,14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,12 టైర్ యూనియన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మదాడి రాజేష్, కోలపిండి మానస, ఎస్ కె. రహీమ్,మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం యాప్...రైతులకు కష్టాలే కష్టాలు!

- **చదువు రాని రైతులకు శాపంగా మారిన డిజిటల్ విధానం**
- **జాప్యంతో ఎండిపోతున్న పంటలు**

**మంథని, డిసెంబర్ 28(డిడి 9 వార్త);**



తెలంగాణ ప్రభుత్వం యూరియా ఎరువుల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలనే ఉద్దేశంతో ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టినా, ఆ యాప్ అమలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా చదువు రాని, స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని చిన్న, సన్నకారు రైతులు యాప్ కారణంగా నానా అవస్థలు పడుతున్నారు.

యూరియా పొందాలంటే యాప్‌లో నమోదు, ఆధార్ లింక్, ఓటీపీ వెరిఫికేషన్ వంటి ప్రక్రియలు తప్పనిసరిగా మారడంతో రైతులు డీలర్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం, ఉన్నా యాప్ వాడటం తెలియక ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది.

యాప్‌లో సర్వర్ డౌన్ అవడం, నెట్‌వర్క్ సమస్యలు, ఓటీపీ రాకపోవడం వంటి సాంకేతిక లోపాల వల్ల యూరియా సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ కారణంగా విత్తన దశలోనే ఎరువు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పొలాల నుంచి డీలర్ షాపుల చుట్టూ తిరుగుతూ రోజులు గడుపుతున్నారు. పని దినాలు నష్టపోతుండటంతో పాటు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోంది. “యాప్ ప్రభుత్వం కోసం కావచ్చు... కానీ రైతులకు మాత్రం ఇది శాపంగా మారింది” అని రైతులు వాపోతున్నారు.

రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు యాప్ విధానాన్ని వెంటనే సవరించాలని, చదువు రాని రైతుల కోసం మానవీయంగా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కనీసం రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా నమోదు చేసి ఎరువులు అందించే విధానం అమలు చేయాలని సూచిస్తున్నారు.

ప్రభుత్వం స్పందించి యాప్ నిబంధనలను సడలించకపోతే రాబోయే రోజుల్లో యూరియా కొరతతో పంటలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు.

# నాగేపల్లి సీ బ్లాక్‌లో ప్రజాసేవకు ఆదర్శంగా నిలిచిన ప్రజాప్రతినిధి భర్త

- **చనిపోయిన కుక్కను స్వయంగా తొలగించి ఇబ్బందులు నివారించిన సర్పంచ్ భర్త**
- **కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు**

**మంథని, డిసెంబర్ 28(డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామం సీ బ్లాక్-2 వార్డులో ప్రజాప్రతినిధి భర్త కొండవెన సుధాకర్ యాదవ్ మానవీయతకు నిదర్శనంగా నిలిచారు. సీ బ్లాక్-2 వార్డులో కుక్క మృతి చెందడంతో దుర్వాసన, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న విషయాన్ని వార్డు సభ్యురాలు నిమ్మల మమత భర్త సంతోష్, సర్పంచ్ కొండవేన దివ్య భర్త సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈరోజు ఆదివారం కావడంతో పంచాయితీ సిబ్బంది అందుబాటులో లేని పరిస్థితి ఉన్నప్పటికీ, సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించారు. సర్పంచ్ భర్త సుధాకర్, వార్డు సభ్యురాలు నిమ్మల మమత భర్త సంతోష్ స్వయంగా అక్కడికి చేరుకుని చనిపోయిన కుక్కను తొలగించి వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని సెలవు దినం అయినా సరే సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రజాప్రతినిధుల తీరును వార్డు ప్రజలు ప్రశంసించారు. బాధ్యతాయుతంగా స్పందించినందుకు సర్పంచ్ దివ్య, వార్డు సభ్యురాలు మమత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పోలు నరేష్ తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇలాంటి తక్షణ స్పందన ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.





# దోపిడీ దారులు

- వ్యాపారాల పేరుతో ఆక్రమణకు గురవుతున్న ప్రధాన రహదారులు
- డ్రైనేజీలను దాటి కట్టడాలు నిత్యం ప్రజలు సంచరించే దారులకు అడ్డంకులు
- అత్యాశతో ఆర్ అండ్ బి స్థలాన్నిసైతం ఆక్రమిస్తున్న బడా వ్యాపారులు
- దోచుకున్న వాడికి దోచుకున్నంత అనే నానుడిని నిజం చేస్తున్న వైనం
- అక్రమ వ్యాపారులకు అండగా నిలుస్తూ అధికారులు అందిస్తున్న మితిమీరిన సహకారం
- నడిరోడ్డుపై అడ్డంగా హోర్డింగ్స్ దర్శనమిస్తున్న దృశ్యం
- అసలే ఇరుకు రోడ్డు దానికి తోడు రోడ్డుపై బోర్డులు, చైర్లు అడ్డం
- భయమేలా మీకు మేమున్నంతవరకు అని హామీ ఇస్తున్న అధికార యంత్రాంగం

చర్ల, డిసెంబర్ 28 (డిడి 9 వార్త)

ప్రధాన రహదారులన్నీ ఆక్రమణలకు గురవుతుండడం ఇది సర్వసాధారణమవ్వడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. వ్యాపార సముదాయాలన్నీ రోడ్డుకెక్కడం కడు విచారకరం. ప్రయాణాలకు, రవాణాకు సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వాలు ప్రజలకు అందించే సౌకర్యం రోడ్లు. గ్రామాల్లోని రహదారులు సైతం వ్యాపారాల పేరుతో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు, షెడ్లు నిర్మించడం ఈ విషయం అధికారులకు తెలిసి కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుంటే దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నారనే సామెత గుర్తుకు రావడంలో అతిశయోక్తి ఏమీ లేదు. అసలే లారీల కారణంగా రోడ్లన్నీ అధ్వానంగా మారి ప్రయాణికులు రోడ్లపైన ప్రయాణాలు చేయలేని దుర్భర పరిస్థితి నెలకొన్నదని, వీటి కారణంగా వాహనదారులు మరింత తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్లపైకి రావాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు, రోడ్లను ఇరువైపులా కబ్జా చేసి నడిరోడ్డు పైన బోర్డులు పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్న తరుణంలో రోడ్లు వేసింది ప్రజల కోసమా లేక హోర్డింగ్స్ కోసమా అని ప్రశ్నిస్తున్నారు. వ్యాపారులకు లబ్ధి చేకూర్చే విధంగా హద్దుపద్దు లేని ఆక్రమణలను, అనుమతులు లేని నిర్మాణాలకు అధికారులు సహకారమందిస్తు వారికి వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే వ్యాపారులు మాత్రం ఏథేచ్ఛగా దందాలు చేసుకుంటున్నారని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ కనీస విచారణ గాని, హెచ్చరించడం గాని అధికారులు చేయకపోవడం నిజంగా అన్యాయమని ఎద్దేవా చేశారు. వ్యాపారుల అక్రమ కట్టడాలకు, ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించడం వారి డొల్లతనానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రజలకు కాకుండా అవినీతిపరులకు అండగా నిలిచి వారికి అనుకూలంగా వ్యవహరిస్తుండడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోందన్నారు. చర్ల మండల కేంద్రంలోని పాత కరెంట్ ఆఫీస్ ముందు (బస్టాండ్ వెనుక రోడ్డు) నుండి ప్రధాన రహదారి( అయ్యప్ప హోటల్ పక్క) వరకు కలుపుతూ గత ప్రభుత్వం టిఆర్ఎస్ హయాంలో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ (సీసీ)రోడ్డు ను మండల పరిషత్ నిధులతో 4 లక్షల రూపాయల వ్యయంతో దాదాపు 90 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పుతో 2020 సంవత్సరంలో నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగినప్పుడు బస్టాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించలేదు ఐతే గత సంవత్సరం 2024 లో కాంపౌండ్ వాల్ ను పూర్తి చేశారు. కాంపౌండ్ వాల్ పూర్తయిననాటి నుండి రోడ్డు చాల ఇరుకుగా తయారైందన్నారు. దీనికి కారణం హోటల్ యజమాని నివాస భవనం వరకు నేరుగా వేయవలసిన రోడ్డు హోటల్ భవనం దగ్గరకు రాగానే మలుపు తిరగడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రోడ్డు నిర్మిస్తున్న సమయంలో సదరు భవన యజమాని చర్ల మేజర్ పంచాయతీలో వార్డు మెంబర్(7వ)గా ఉండడం కూడా స్థానికుల అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు. తరువాత బస్టాండ్ పక్కనే పెట్రోల్ బంక్ (hp)ను నిర్మించడంతో విశాలంగా ఉన్న రోడ్డు మరింత ఇరుకుగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఇది చాలదన్నట్లు హోటల్ యజమాని డ్రైనేజీ కాలువను దాటి షెడ్డును ప్రధాన రహదారి వైపుకు విస్తరించడమే కాకుండా హోటల్ ముందు రోడ్డుకు అడ్డంగా పెట్టిన బోర్డులు, వేసిన చైర్లు, నిలిపిన వాహనాల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హోటల్ భవనం వెనుక డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఆ మురికి నీరంతా రోడ్డుపై రావడంతో రోడ్డంతా చెడు వాసనతో దుర్గంధంగా తయారైందని వ్యక్తం చేశారు. ఈ మేరకు హోటల్ యజమాని భవనానికి సంబంధించి వారి స్థలం హద్దులు ఎక్కడి వరకు ఉన్నాయో, ఎక్కడైనా ఆక్రమణకు గురైందా లేదా తెలుపవలసిందిగా మండల తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులను స్థానికులు కోరుచున్నారు. ఈ విషయంపై తక్షణమే అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి స్థానికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుచున్నారు.

## నూతన సర్పంచ్ మేడారం బీర్ పాల్ (బ్రహ్మీ)ని సన్మానించిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్

అంతర్గాం పాలకుర్తి రిపోర్టర్
డి డి 09 వార్త

నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ **

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం గ్రామంలోని నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మేడారం వీరు పాల్ (బ్రహ్మీ ) వారి పాలకవర్గాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధరంపూరి శాసనసభ్యులు మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమారు మాట్లాడుతూ ప్రజా సేవే అంకితం గ్రామ అభివృద్ధి మా దేయం అంటూ మా పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థులు వారి వారి గ్రామాల్లో గెలుపొందిన సందర్భంగా వారికి సన్మానం చేస్తూ, మీ గ్రామం అభివృద్ధి చెందాలంటే నేను మీకు తోడుగా ఉన్నానంటూ గ్రామంలో ఏ అభివృద్ధి పనులు ఉన్నాయో వాటికి సంబంధిత నిధులను మన పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన మీకు అందిస్తూ మీ గ్రామాలను అభివృద్ధి దిశగా మీ వంతుగా ముందుకు తీసుకు వెళ్తానని మాట ఇవ్వడం జరిగిందని మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి మేడారం గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్ తన గ్రామం తరపున మంత్రికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# విలోచవరం ఇసుక రీచ్ నిలిపివేతతో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత

మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త);

మంథని నియోజకవర్గంలోని విలోచవరం గ్రామ పరిధిలో గోదావరి నదిలో నుంచి ఉచిత ఇసుక రవాణాకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక సరఫరా చేయాల్సి ఉండటంతో గ్రామీణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

అయితే అటవీశాఖ అధికారులు విలోచవరం ఇసుక రీచ్ ముసళ్ళ అభయారణ్యం పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ ఉచిత ఇసుక రవాణాను అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో అప్పటికే ప్రారంభమైన ఇసుక తరలింపు ఒక్కసారిగా నిలిచిపోయింది. ఈ నిర్ణయంతో విలోచవరం, పరిసర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. నిర్మాణ పనులు మొదలుపెట్టిన లబ్ధిదారులు ఇసుక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ మార్కెట్‌లో ఇసుక ధరలు అధికంగా ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నాయి. ఇసుక రీచ్ నిలిపివేతపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తామంటూ ప్రకటించడం, మరోవైపు శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు నిలిచిపోవడం అన్యాయమని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రత్యామ్నాయ ఇసుక రీచ్‌ను వెంటనే కేటాయించాలని లేదా అటవీ నిబంధనలకు లోబడి ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలంటే విలోచవరం ఇసుక సమస్యపై ప్రభుత్వం, అటవీశాఖ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో తక్షణ నిర్ణయం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే నిరసనలు చేపట్టే అవకాశముందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
సోమవారం
29-12-2025

## కేశనపల్లి గ్రామ సర్పంచ్ విజయోత్సవంలో మొక్కు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకుడు

**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త):**

ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ సర్పంచ్‌గా పేగూడ తిరుమల కుమార్ ఘన విజయం సాధించిన సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ కేశనపల్లి గ్రామ అధ్యక్షుడు కలవేన మారుతి ప్రత్యేక మొక్కు చెల్లించారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైన పేగుడ తిరుమల కుమార్ గ్రామ అభివృద్ధికి అంకిత భావంతో పని చేయడం దేవుడిని ప్రార్థించినట్లు కలవేన మారుతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,సర్పంచ్ పేగూడ తిరుమల కుమార్ నాయకత్వంలో కేశనపల్లి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం గారు, సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్ గార్లు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ గారు, ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య,గ్రామ వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం..

- **పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.**

**డిసెంబర్ 28 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయం, సమానత్వమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని కొనియాడారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, మరి కాల సర్పంచ్ కురసం కన్నయ్య, సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్, సీతాదేవి, కాల్వ సుందర్ రావు, పి మురళి, దర్ర రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంసాయి, మండలమైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ పాల్గొన్నారు.



## నూతన సర్పంచుల పాలన ఎలా ఉంటుందో___ నిపుణుల ప్రశ్న..

- **అనుకూలంగా సాగుతుందా? లేక వారి నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందా?**
- **ప్రతి వర్గానికీ సమాన న్యాయం చేస్తారా ..? పక్షపాతమా చూపిస్తారా ప్రజల మనసులో ఎన్నో ప్రశ్నలు...**
- **ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారా? లేక పాలనలో నిర్లక్ష్యం, పక్షపాతం చూపుతారా? అనే ప్రశ్నలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారాయి...**

**పినపాక, డిసెంబర్ 28 (డి డి 9 వార్త)**




**ఆర్టి:**

నియోజకవర్గ మండలాల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు గ్రామపంచాయతీ పరిపాలనను ఏ విధంగా నడిపిస్తారోనన్న అంశంపై గ్రామస్తుల్లో ఆసక్తి, ఆందోళన రెండూ వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేస్తారా? ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారా? లేక పాలనలో నిర్లక్ష్యం, పక్షపాతం చూపుతారా? అనే ప్రశ్నలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారాయి.

గ్రామపంచాయతీ పరిపాలన అనేది తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక అంశాలతో ముడిపడి ఉంటుంది. ఈ పనుల్లో సర్పంచుల చొరవ, నిజాయితీ ప్రజల జీవితాలపై నేరుగా ప్రభావం చూపుతుంది. అందుకే నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పారదర్శకంగా, ప్రజాభిముఖంగా పాలన సాగిస్తారని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

అయితే గత అనుభవాల నేపథ్యంలో కొందరు గ్రామస్తులు అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పాలన, అనుచరుల జోక్యం, నిధుల దుర్వినియోగం వంటి సమస్యలు ఎదురవుతాయేమోనన్న భయం ఉంది. మరోవైపు, ప్రజలతో సమన్వయం పెంచి, గ్రామసభలకు ప్రాధాన్యం ఇస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. మొత్తంగా సర్పంచుల పనితీరే గ్రామ భవిష్యత్తును నిర్ణయించనుందని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు....

## చదువుల తల్లి సావిత్రీబాయిపూలే అని తెలుసుకోవాలి

- **మూల సూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన...**
- **అట్టడుగు వర్గాలకు మహనీయుల చరిత్ర చాటి చెప్పాలి**
- **సమసమాజ స్థాపన ఉపన్యాసాలకే పరిమితం అవుతోంది**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, డిసెంబర్ 28 (డిడి 9 వార్త):**

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయి కంప్యూటర్, మొబైల్‌ఫోన్‌లలో ముందుకు సాగుతున్న క్రమంలో మూలసూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ నగర్ లోని CSB ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 500మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలల నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందని, మీ మేధస్సును పరీక్షించుకోవడానికి ఇదో పరీక్ష అని ఆయన అన్నారు. కంప్యూటర్‌లు, మొబైల్ ఫోన్‌లలో అనేక విషయాలు వింటుంటారని, చూస్తుంటారని, కానీ ఇంకా అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. తాను ఎమ్మెల్యేస్థాయి ఎదిగినా భూమిని విడిచి సాగు చేసినట్లుగా తన ప్రయాణం కొనసాగుతుందని, తన ప్రయాణంలా మీ ప్రయాణం ఉండకూదనే ఆలోచనతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. మహనీయులు ఎవరు వారి చరిత్ర ఏంటనే విషయాలు ఇంకా అనేక మందికి తెలియదని, కులాలు, మతాలు పెరిగిపోతున్న క్రమంలో అలాంటి వాటిని నిర్మూలించాలనే ఆలోచనతో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని ఓ మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఇక్కడకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే సమసమాజం ఏర్పడాలని అనేక మంది గొప్పగా ఉపన్యాసాలు ఇస్తుంటారని, కానీ ఆచరణలో మాత్రం జరుగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనకు నిజమైన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని ఆమె చరిత్ర ఈ సమాజానికి తెలియజేయాలనే ఆలోచనతో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గొప్పగా పోటీలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని, లక్ష బహుమతి ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. నిస్వార్థంగా ఎలాంటి బంధుప్రీతి లేకుండా పరీక్షా ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాను తన తల్లిని చూడలేదని, చిన్నతనంలోనే కోల్పోయానని, మీ తల్లి అంబలి, గంజి పోసేదని చుట్టుపక్కల వాళ్లు గొప్పగా చెప్పే వాళ్లని ఆమె సేవకు ప్రతిరూపంగా ఇలాంటి కార్యక్రమాలను తన తల్లిపేరును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహనీయులు జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే చరిత్రను అట్టడుగువర్గాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని వాళ్లే మన వెలుగులు, మన జీవితమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.....

## నీటి గుంటలో పడి యువకుడు మృతి..

**డిసెంబర్ 28 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్ వయస్సు (33).S/0 గణపతి, గత కొంతకాలంగా పిడుసు వ్యాధితో బాధపడుతున్నాడని, నిన్నటి రోజున అనగా 27వ తారీకు నాడు మధ్యాహ్నం తన గ్రామస్తులతో గ్రామ శివారులో ఉన్న గోదావరి కోరేగడ్డ సమీపంలో నీటిమడుగులో చాపలు పట్టడానికి వెళ్ళగా, మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మృతుడు నీటిలో దిగగానే అకస్మాత్తుగా పిడుసు రావడంతో మోకాళ్ళ లోతు నీటిలో పడిపోయి చనిపోయినాడు అని మృతుని భార్య అయిన బొగ్గుల మౌనిక ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు తెలిపారు.



# శ్రీ కృష్ణావతారంలో భద్రాద్రి రాముడి కనువిందు

- ముగిసిన రామయ్య అవతార లీలా ఘట్టం.
- భక్తజన సంద్రమైన రామాలయం
- భక్తజనంతో పులకించిన మిథిలా స్టేడియం
- ది క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ సహకారంతో కన్నుల పండువగా శోభాయాత్ర
- నేడు తిరుమంగై ఆళ్వార్ పరమపదోత్సవం





భద్రాచలం, డిసెంబర్ 28 (డిడి9 వార్త) భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఆదివారం శ్రీకృష్ణావతారంలో దర్శనమిచ్చారు. 20న ప్రారంభమైన స్వామివారి అవతారాలు ఆదివారంతో ముగిశాయి. తొలుత స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవతారాల్లో భాగంగా శ్రీ కృష్ణావతారుడైన రామయ్యకు వైభవోపేతంగా ఊంజల్ సేవ జరిపారు. ఈ సందర్భంగా ఆస్థాన విద్వాంసులు కీర్తనలు అలపిస్తుండగా ఆలయ అర్చకులు శ్రీకృష్ణుడైన రామయ్యను ఊయల్లో ఊపుతూ వేద మంత్రాలు చదివారు. అనంతరం హారతిని సమర్పించారు. డోలోత్సవంలో పాల్గొని స్వామివారిని చూసి తరించిన భక్తులకు వెయ్యి ఆశ్వమేధయాగ ఫలాలకు దక్కినంత పుణ్యం. సర్వ పాపాలు తొలగి సుఖసంతోషాలు లభిస్తాయని పం డితులు వివరించారు. వెన్న, అటుకులు, బెల్లం భక్తులు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. వీటిని స్వామివారికి నివేదన ఇచ్చి ఆ తర్వాత భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం రామ నామస్మరణతో మార్మోగింది. స్వామి వారిని దర్శం చుకునేందుకు వచ్చిన భక్తజనంతో పండుగ శోభసంతరించుకుంది. అనంతరం క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ వారి సహకారంతో శోభాయాత్ర సహాయ సహకారాలతో వైభవోపేతంగా జరిపారు. సంఘుభాద్యులు ఆలయ అధికారులు స్వామివారిని పల్లకీపై ఊరేగింపుగా కోలాటాలు, మేళతాళాలు నడుమ మిథిలా స్టేడియంలోని వేదికపైకి తీసు కొచ్చి ఆశీనులు చేశారు. భక్తుల దర్శనార్థం తిరువీధి సేవ ఘనంగా జరిపారు.

## -నేడు తిరుమంగైశ్వార్ పరమపదోత్సవం

శ్రీ సీతారామ చంద్రస్వామివారి ఆలయంలో గురు వారం తిరుమంగై ఆళ్వార్ పరమపదోత్సవం జరగ నుంది. రామాలయంలోని ఆస్థాన మండవంలో ఈ. ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. తిరుమంగై ఆళ్వార్ స్వామివారి పాదాల చెంత పరమపదించి అనంతరం స్వామివారి అనుగ్రహంతో జీవం పోసు కుంటారు. ఈ నేపథ్యంలోనే ప్రతీ ఏటా తెప్పో త్సవం రోజు ఆలయంలో ఈ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ.





# గోదావరి తీరాన 'ఏరు' కళా వైభవం

- ప్రత్యక్ష చిత్రలేఖనంతో అలరించిన కళాకారులు
- విజేతలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్, ఎమ్మెల్యే
- ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న చిత్రకళా ప్రదర్శన

**భద్రాచలం, డిసెంబరు 28 (డిడి9 వార్త)** భద్రాచలంలో వైభవంగా జరుగుతున్న 'ఏరు' ఉత్సవాలు ఆదివారం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గోదావరి నది తీరంలో ఏర్పాటు చేసిన ఓపెన్ ఆర్ట్ స్పేస్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిత్రకారులు తమ కుంచెలకు పనిచెప్పి, కాన్వాస్‌పై అద్భుతమైన చిత్రాలను ఆవిష్కరించారు. ప్రత్యక్ష చిత్రలేఖనం (లైవ్ పెయింటింగ్) ద్వారా వారు ప్రదర్శించిన సృజనాత్మకత పర్యాటకులను మంత్రముగ్ధులను చేసింది.

## ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాల అందజేత

ఉత్సవాల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి ఉత్సవాలు స్థానిక కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి చక్కని వేదికలని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, కళాకారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# మేడారం మహాజాతరకు పటిష్టమైన భద్రత

- గద్దెల చుట్టూ పోలీసు భద్రతా వలయం ఏర్పాటు
- 200 మంది పోలీసు ఇన్‌స్పెక్టర్లతో నిరంతర పహారా
- ఆదివారం గద్దెల వద్ద భక్తుల రద్దీ పరిశీలన
- ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ముందస్తు ప్రణాళికలు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా
- గత అనుభవాలతో మరింత కట్టుదిట్టమైన భద్రత
- అడవుల్లో బస చేస్తున్న భక్తులపై పోలీసుల పర్యవేక్షణ
- మేడారం మహాజాతరకు భారీగా తరలివస్తున్న భక్తులు



ఏటూర్ నాగారం (క్రైమ్), డిసెంబర్28, (డీడీ9 వార్త): ఈసారి మేడారం మహాజాతరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా భారీగా వచ్చే భక్తుల కారణంగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఆదివారం ములుగు డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయులతో కలిసి ఎస్పీ మేడారాన్ని సందర్శించారు. గద్దెల చుట్టూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అక్కడికి వచ్చిన భక్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెండు నుంచి మూడు లక్షల వరకు భక్తులు వచ్చినప్పటికీ, జాతర సమయంలో ఈ సంఖ్య నాలుగు రెట్లు పెరిగే అవకాశం ఉందని ఎస్పీకి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

మహాజాతర సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా గద్దెల ప్రాంతంలో పోలీసు భద్రతా వలయం ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసు ఇన్‌స్పెక్టర్లు, అదనపు బలగాలతో పహారా కొనసాగుతోంది. దొంగతనాలు, అసాంఘిక ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. స్టూవర్టుపురం, కరీంనగర్, పాలకొల్లు, నెల్లూరు, విజయవాడ వంటి ప్రాంతాల నుంచి దొంగలు వచ్చే అవకాశం ఉంటుందని, గతేడాది పలువురిని పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చామని గుర్తు చేశారు.

మేడారం చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో అడవుల్లో భక్తులు చెట్ల కింద బస చేస్తూ వంటావార్పు చేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. మేడారం నుంచి తాడ్వాయి, నార్లాపురం-వెంగ్లాపురం, ఊరట్టం-ఐలాపురం వరకు అడవులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడా అప్రమత్తత లోపించకుండా భద్రతా చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ స్పష్టం చేశారు.

